జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
బుధవారం 15 అక్టోబర్ 2025 పేజీలు : 14




2 లో..



ధాన్యం తడవకుండా ముందు జాగ్రత్త పాటించాలి

## సింథటిక్ ట్రాక్, ఓపెన్ జిమ్
# ఏర్పాటుకు ప్రయత్నిస్తాం

**ఎన్జీ కళాశాల మైదానం పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**



**నల్గొండ అక్టోబర్ 14(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

నల్గొండ పట్టణంలోని ఎన్జీ కళాశాల మైదానంలో సింథటిక్ ట్రాక్, ఓపెన్ జిమ్ ఏర్పాటుకు ప్రయత్నిస్తామని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. మంగళవారం ఆమె ఎన్జీ కళాశాల మైదానంలో సింథటిక్ ట్రాక్ ఏర్పాటు విషయమై ఉదయపు నడక ద్వారా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ఎన్జీ కళాశాల మైదానం నల్గొండకు ఒక మంచి గుర్తింపు అని అన్నారు. ఎన్ జి కళాశాల మైదానంలో మంచి క్రీడా ...మిగతా 2లో

## బుద్ధవనములో ఘనంగా దమ్మ విజయోత్సవ వేడుకలు

**బౌద్ధం మతం కాదు జీవన విధానాన్ని తెలిపే ఒక గొప్ప మార్గదర్శకం**

**ప్రొఫెసర్ మహేష్ దియోకర్**

**బుద్ధ వనంలో డిజిటల్ మ్యూజియం ఏర్పాట్లకు సన్నాహం**

**ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్య**

మిగతా 2లో



## రైతులు అకాల వర్షాల పట్ల
# జాగ్రత్తగా ఉండాలి

**రైతులు నాణ్యతా ప్రమాణాలతో కూడిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి సహకరించాలి**
**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**
**కనగల్ మండలం, దోరేపల్లి లో ఐకెపి ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్**



**నల్గొండ అక్టోబర్ 14(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

రైతులు నాణ్యతా ప్రమాణాలతో కూడిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి సహకరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. మంగళవారం ఆమె కనగల్ మండలం, దోరేపల్లి లో ఐకెపి ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. దొరేపల్లి కొనుగోలు కేంద్రానికి పెద్ద మొత్తంలో దాన్యం వచ్చేందుకు అవకాశం ఉన్నందున ధాన్యం కొనుగోలు కేంద్రానికి విశాలమైన స్థలాన్ని చూడాలని నిర్వాహకులకు సూచించారు. రైతులు వారి కళ్ళంలోనే ధాన్యాన్ని ఆరబెట్టి ఎలాంటి ...మిగతా 2లో

## బెగ్గర్స్ ను సర్వే చేయాలని కలెక్టర్ ఆదేశం

**కోదాడ టౌన్,అక్టోబర్ 14 (ప్రజా జ్యోతి):**

కోదాడ పట్టణంలో బెగ్గర్స్ ఎంతమంది ఉన్నారని సర్వే చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవర్ ఆదేశించారు.



కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం ఆర్డీవో సూర్యనారాయణ,కోదాడ పురపాలక సంఘ కమిషనర్ గారి ఆదేశానూ సరం, మున్సిపాలిటీ సిబ్బంది సర్వే నిర్వహించారు. సర్వే అనంతరం పునరావాస కేంద్రాలకు బెగ్గర్స్ ను తరలించి ఉన్నట్లుగా తెలిపారు. ఈ సర్వేలోమున్సిపల్ కమిషనర్ రమాదేవి, సి ఓ వెంకన్న , ఆర్పీలు, అజ్మీరా దుర్గ, తేజావత్ ధనలక్ష్మి, , ప్రమీల, రాజ్యలక్ష్మి, రమ్య తదితరులు పాల్గొన్నారు.

## కుమ్మరులు ఐక్యత భావంతో ముందుకు సాగాలి....

10 లో..



# రైతులు అకాల వర్షాల పట్ల జాగ్రత్తగా ఉండాలి





(మొదటి పేజీ తరువాయి)

తాలు, తరుగు లేకుండా కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, తద్వారా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను పొందాలని కోరారు. రైతులు అకాల వర్షాల పట్ల జాగ్రత్తగా ఉండాలని, వర్ష సూచన ఉన్నందున ప్రతిరోజు ధాన్యంపై టార్పాలిన్ లు కప్పి ఉంచాలని తెలిపారు.తగినంత తేమశాతం వచ్చిన తర్వాతనే ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. నిర్వాహకులు ప్రతిరోజు తేమ శాతం వివరాలను రిజిస్టర్లో నమోదు చేయాలని ఆదేశించారు. అలాగే సీరియల్ నెంబర్ ప్రకారం ధాన్యం కొనుగోలు చేయాలని, తేమ ఎక్కువగా లేకుండా ధాన్యాన్ని కొనాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి ,ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశం, తహసిల్దార్ పద్మ తదితరులు ఉన్నారు.

# ధాన్యం తడవకుండా ముందు జాగ్రత్తగా పాటించాలి

**నల్గొండ అక్టోబర్ 14 (ప్రజా జ్యోతి ప్రతినిధి):**

వర్షసూచనను దృష్టిలో ఉంచుకొని రైతులు కొనుగోలు కేంద్రాలకు తెచ్చిన ధాన్యం తడవకుండా ముందు జాగ్రత్తగా టార్పాలిన్ లు కప్పి ఉంచాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. మంగళవారం ఆమె నల్గొండ జిల్లా, చిట్యాల మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. అకాల వర్షం వల్ల వర్షానికి తడవకుండా టార్పాలిన్లు కప్పి ఉంచాలని, ఉదయం ధాన్యాన్ని ఆరబెట్టాలని రైతులకు సూచించారు. సరైన తేమ వచ్చిన తర్వాత స్థానిక శాసన సభ్యుల సారథ్యంలో ధాన్యం కొనుగోలును ప్రారంభించడం జరుగుతుందని ఆమె తెలిపారు. రైతులు నాణ్యతా ప్రమాణాలతో కూడిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకు వచ్చినట్లయితే ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను పొందవచ్చని అన్నారు. ఇందుకుగాను రైతులు ధాన్యం ఎక్కువ తేమ లేకుండా, 17% తేమ మీంచకుండా తాలు, తరుగు వంటివి లేకుండా ధాన్యాన్ని తూర్పారబట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, డి. ఎస్. ఓ వెంకటేష్, మార్కెటింగ్ ఏ డి ఛాయా దేవి, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# బుద్ధవనములో ఘనంగా దమ్మ విజయోత్సవ వేడుకలు

## బౌద్ధం మతం కాదు జీవన విధానాన్ని తెలిపే ఒక గొప్ప మార్గదర్శకం

## ప్రొఫెసర్ మహేష్ దియోకర్

## బుద్ధ వనంలో డిజిటల్ మ్యూజియం ఏర్పాట్లకు సన్నాహం

## ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్య





**నాగార్జునసాగర్ అక్టోబర్ 14 (ప్రజా జ్యోతి)**

బౌద్ధం ఒక మతం కాదని అది జీవన విధానం తెలిపే ఒక దమ్మ మార్గమని పూణే యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ మహేష్ దియోకర్ అన్నారు,మంగళవారం నాగార్జునసాగర్ బుద్ధ వనములో దమ్మ విజయోత్సవ వేడుకలను బుద్ధవనం ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్య అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు,ఈ సందర్భంగా బుద్ధ వనములోని బుద్ధ పాదాల వద్ద పుష్పాంజలి ఘటించి వందనం సమర్పించి, మహాస్థూపం అంతర్భాగంలోని ధ్యాన మందిరంలో బుద్ధ జ్ఞాన జ్యోతిని వెలిగించారు.అనంతరం సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రొఫెసర్ మహేష్ ధియేటర్ మాట్లాడుతూ బుద్ధుని దమ్మచక్ర ప్రవర్తన సారాంశాన్ని విస్తరిస్తూ అశోకుడు బౌద్ధాన్ని స్వీకరించిన రోజుని దమ్మ విజయముగా చెప్పబడు తుందన్నారు,ఇదే రోజున డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బుద్ధుని బోధనలకు అమితంగా ఆకర్షకులై బౌద్ధాన్ని స్వీకరించారు అని అన్నారు,బౌద్ధ ధమ్మము తో సమత మమత సహెూదర తత్వం,విరాసిల్లిందన్నారు. ఆనాడు పాలి భాషలో అనేక ధమ్మ శాసనాలను ప్రపంచ నలుమూలల అశోక చక్రవర్తి విస్తరింపజేసి ప్రపంచం అంతట దమ్మ లిపి శాసనాల రూపంలో బుద్ధ దమ్మ సారాంశాన్ని వ్యాప్తి చేశారన్నారు.డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ అసమానతలను రూపుమాపడానికి మనిషిలో ప్రేమ కరుణలను,సద్ధర్మాన్ని సాధించడానికి, సమానత్వాన్ని కలిగించడం కోసం బుద్ధ దమ్మ మే మార్గమని చాటా డన్నారు. ఇలాంటి మహాత్ములు స్వీకరించిన సర్ధర్మాన్ని ముందుకు తీసుకుపోవలసిన అవసరం ఉందన్నారు,వీటన్నిటికీ బుద్ధవనం కేంద్రంగా నిలుస్తుందని ఆకాంక్షించారు,బుద్ధ వనంలో బుద్ధుని బోధనలు తెలియజేసేలా ఒక విద్యా కేంద్రం ఏర్పాటు చేయాలని బుద్ధవనం ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్య కు సూచించారు,అనంతరం మహాత్మా గాంధీ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ అల్తాఫ్ హుస్సేన్ మాట్లాడుతూ బుద్ధవనం తెలంగాణకు ల్యాండ్ మార్కుగా నిలుస్తుంది అనడంలో అతిశయోక్తి లేదన్నారు. ప్రశాంతతకు,దమ్మానికి,జ్ఞానానికి,ప్రేరణకు మారుపేరుగా బుద్ధవనం నిలుస్తుంది అన్నారు,బుద్ధిష్ట స్టడీస్ లో సర్టిఫికేషన్ విద్యను అందించే విధంగా కృషి చేస్తామన్నారు,ప్రపంచ వ్యాప్తంగా బుద్ధుని బోధనలు,బుద్ధుని దమ్మసారం బుద్ధవనం కేంద్రంగా ప్రచారం జరగాలని రాబోయే 10 నుండి 15 సంవత్సరాలలో బుద్ధవనం ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు.బుద్ధ వనములో విద్యా కేంద్రానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు,అనంతరం హైదరాబాద్ రెడ్డి మహిళా కళాశాల కార్యదర్శి ముత్యం రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ సహకారంతో బుద్ధ వనంలో బౌద్ధ అధ్యయన కేంద్రాన్ని ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దేశ భవిష్యత్తుకు యువతే ప్రధానమని బౌద్ధ దమ్మ ఆవశ్యకతను యువత తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు,అనంతరం బుద్ధవనం ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్య మాట్లాడుతూ బుద్ధ ధమ్మం తెలంగాణలో ఎలా ప్రవేశించింది అనేదానిపై ఆయన వివరించారు,బుద్ధవనాన్ని మరింతగా అభివృద్ధి పరిచేందుకు కృషి జరుగుతుందని ఇప్పటికే డిజిటల్ మ్యూజియాన్ని ఏర్పాటు ప్రక్రియ ప్రారంభమైందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మహాత్మ జ్యోతిబాపూలే బీసీ గురుకుల డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మాధవి లత,బుద్ధవనం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శాసన,ఎస్టేట్ మేనేజర్ రవిచంద్ర,నల్గొండ జిల్లా టూరిజం అధికారి శివాజీ,బుద్ధవనం ఆర్ట్స్, ప్రమోషన్స్ మేనేజర్ శ్యామ్ సుందర్ రావు,బౌద్ధ అభిమానులు,బీసీ గురుకుల డిగ్రీ కళాశాల విద్యార్థులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# సింథటిక్ ట్రాక్, ఓపెన్ జిమ్ ఏర్పాటుకు ప్రయత్నిస్తాం

(మొదటి పేజీ తరువాయి)

సౌకర్యాలను కల్పించే విషయంలో మున్సిపల్ లేదా జిల్లా యంత్రాంగం నిధులతో అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామని, ముఖ్యంగా సింథటిక్ వాకింగ్ ట్రాక్, హైమాస్ లైట్లు, ప్రస్తుతం ఉన్న ఓపెన్ జిమ్ కు మరమ్మతులు, అదనంగా ఓపెన్ జిమ్ ఏర్పాటు వంటి అత్యవసర సౌకర్యాలన్నిటిని కల్పించే విషయంపై దృష్టి సారిస్తామని, ఇందుకుగాను సంబంధిత అధికారులు అంచనాలు రూపొందించి సమర్పిస్తే త్వరితగతిన వాటిని చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. అలాగే ఎన్ జి కళాశాల మైదానం స్థలాన్ని ఎవరు ఆక్రమించుకోకుండా కాపాడాల్సిన బాధ్యత ఉందని అన్నారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, వాకర్స్ అసోసియేషన్ నుండి బండారు ప్రకాష్, రేపాల మదన్మోహన్, డాక్టర్ పుల్లారావు, గోన రెడ్డి, సౌరయ్య, కళాశాల ప్రిన్సిపల్ ఉపేందర్, లింగయ్య, మాజీ కౌన్సిలర్ మిర్యాల యాదగిరి, రాచకొండ గిరి, వెంకన్న, యాస వెంకట్ రెడ్డి ,సరళ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా వాకర్స్ అసోసియేషన్ సభ్యులు జిల్లా కలెక్టర్ ను శాలువా, మొమెంటులతో సత్కరించారు.



# సెటిల్ పోటీల విజేతలకు బహుమతుల ప్రధానం



కోదాడ టౌన్, అక్టోబర్ 14 (ప్రజా జ్యోతి):

కోదాడ పట్టణంలోని శ్రీమన్నారాయణ కాలనీ లోని ఆంజనేయ రెసిడెన్స్ వద్ద ఉన్న అవుట్ డోర్ షటిల్ కోర్టులో మంగళవారం నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విజేతలకు నిర్వాహకులు బహుమతులను అందజేశారు. ప్రథమ బహుమతి యూసఫ్, మహేశ్వర్ రెడ్డి, ద్వితీయ బహుమతి స్వామి జానీ లు గెలుచుకున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతినెల ఇంకొకసారి ఈ టోర్నమెంట్ నిర్వహిస్తామని క్రీడాకారుల స్నేహభావాన్ని పెంపొందించేందుకు ప్రతినెల షటిల్ పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారులు శేఖర్, సురేష్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, మోదుగు వీరారెడ్డి, నరేందర్, కుర్రి అచ్చయ్య, అశోక్ గౌడ్, వేమూరి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు టై,బెల్టు,ఐడి కార్డులు సహకరించిన దాత



పెన్ పహాడ్ అక్టోబర్ 14 (ప్రజా జ్యోతి):

విద్యార్థులు దాతలు అందించే సహాయ సహకారాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రధానోపాధ్యాయులు బుడిగం కోటేశ్వరరావు అన్నారు సోమవారం మండల పరిధిలోని లింగాల గ్రామంలోని ఎంపీపీఎస్ ప్రభుత్వ పాఠశాలలో ఒకటవ తరగతి నుండి ఐదవ తరగతి వరకు విద్యను అభ్యసిస్తున్న యాభై మంది విద్యార్థులకు ఐదువేల రూపాయల విలువ కలిగిన టై,బెల్టు,ఐడి కార్డులను బిఆర్ఎస్ యువ నాయకులు, స్థానిక కనకదుర్గ దేవాలయ కమిటీ చైర్మన్ కేసిరెడ్డి కోటిరెడ్డి విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్య పట్ల ఆసక్తి కలిగి ఉన్నతంగా చదివి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరారు. విద్యార్థులకు టై, బెల్టు, ఐడి కార్డులను అందించడం సంతోషకరంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, గోవింద్,సతీష్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# టెన్త్ క్లాస్ మెమో మిస్సింగ్

పాలకవీడు, అక్టోబర్ 14(ప్రజా జ్యోతి):



సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలం పరిధిలోని దేవలా తాండ గ్రామస్తుడైన బానోతు సిద్దార్థ తండ్రి నాగు అను వ్యక్తి అక్టోబర్ 8,2025 న దేవాలతండా నుండి పాలకవీడు కి బైక్ పై వస్తున్న సందర్భంలో మార్గమధ్యంలో తనతో పాటుగా తీసుకెళుతున్న ఒరిజినల్ 10వ తరగతి మెమో ఎక్కడో పోవటం జరిగింది.ఎవరికైనా దొరికితే 9542695430 ఈ నంబర్ కి తెలియజేయగలరు.

# రూ.20 తో భీమా... 2లక్షల భీమా..!

## ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకంలో ప్రతి ఒక్కరిని భాగస్వాములుగా చేయాలి - కమిషనర్ జి.శ్రీనివాస్




మిర్యాలగూడ, అక్టోబర్ 14,( ప్రజాజ్యోతి ):

సంవత్సరానికి కేవలం 20 రూపాయల ప్రీమియంతో, రెండు లక్షల పరిహారం పొందే అవకాశం ప్రధానమంత్రి సురక్ష భీమా యోజన పథకం లో ఉందన్నారు మున్సిపల్ కమిషనర్ జి.శ్రీనివాస్. ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకంపై మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో మెప్మా రిసోర్స్ పర్సన్స్ తో అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు . ఈ కార్యక్రమం లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కమిషనర్ మాట్లాడుతూ నల్లగొండ జిల్లా కలెక్టర్ ఆదేశానుసారము ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకాన్ని పట్టణంలోని ప్రతి ఒక్కరి తో మెప్మా రిసోర్స్ పర్సన్స్ ఎన్రోల్మెంట్ చేయించాలని కోరారు. ఈ పథకంలో ప్రతి సంవత్సరం ఏడాదికి ప్రీమియం కేవలం 20 రూపాయలు చెల్లిస్తే చాలన్నారు. ఈ పథకంలో చేరేందుకు 18 నుంచి 70 సంవత్సరాల వయస్సు గల వాళ్లందరూ కూడా దీనికి అర్హులు అని అన్నారు .ప్రమాదవశాత్తు రెండు చేతులు రెండు పాదాలను ఉపయోగించ లేకపోవడం లేదా ఒక కన్ను చూపు పోవడం లేదా ఒక చేయి లేదా ఒక పాదంఉపయోగించలేకపోవడం జరిగినా బీమా సొమ్ము కు అర్హులవుతా రు అన్నారు.పాక్షిక వైకల్యంపై అయితే ఒక చేయి లేదా ఒక పాదం ఉపయోగించలేకపోయినట్లైతే అలాంటి వారికి అర్హత కల్పిస్తామని అన్నారు. కుటుంబంలో ఎవరికైనా ప్రమాదవశాత్తు మరణంసంబంధించినట్లయితే ఆ కుటుంబాన్ని ఆదుకునేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టినటువంటి ఈ స్కీము ఉపయోగపడుతుందన్నారు. ఈ పథకాన్ని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలన్నారు. ప్రతి ఏడాది జూన్ ఒకటో తారీకు నుండి మే 31 వరకు ఈ బీమా కవరేజీ అందుబాటులో ఉంటుందన్నారు. ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకం కింద అమెజాన్, మీ షో ,మీ జొమాటో, ఫ్లిప్ కార్ట్ తదితర షాపింగ్ మాల్ లో పనిచేస్తున్న టువంటి సేల్స్ మెన్స్ కూడా అర్హులే అని తెలియజేశారు. ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకంలో సభ్యులను చేర్పించేందు కు మున్సిపల్ కార్యాల యంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జ్ఞానేశ్వరి, యూనియన్ బ్యాంకు అధికారి నవీన్, మెప్మా టీఎంసి బిక్కయ్య కమ్యూనిటీ ఆర్గనైజర్లు శ్రీనివాస్,వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ దీక్ష మద్దిమడుగు గోడ పత్రిక ఆవిష్కరణ



నాంపల్లి, అక్టోబర్ ,14(ప్రజా జ్యోతి):

మండల కేంద్రంలో శ్రీ సీతా రామచంద్ర స్వామి దేవస్థానంలో హనుమాన్ దీక్ష మద్దిమడుగు గోడ పత్రికను హనుమాన్ శక్తి జాగరణ సమితి యువజన విభాగం నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పానగంటి మహేష్ గౌడ్ గురుస్వామి ఆధ్వర్యంలో ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈనెల 23నుంచి నుండి 26వరకు హనుమాన్ దీక్ష పీఠాధిపతి శ్రీ కేతావత్ జయరాం గురుస్వామి వారి కరకమలముల మీదగా మాలధారణ జరుగును. కావున మండలంలోని అన్ని గ్రామాలలో అధిక సంఖ్యలో హనుమాన్ దీక్ష సేకరించి హిందూ ధర్మాన్ని హిందువుల ఐక్యతను చాటి చూపాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కోట రఘునందన్ , ప్రధాన కార్యదర్శి అల్లంపల్లి ఆనంద్, అయ్యప్ప గురుస్వామి ,గోలి కృష్ణ ,హనుమాన్ శక్తి జాగరణ సమితి అధ్యక్షులు కర్నాటి గోవర్ధన్, పట్టణ మాజీ ఉప సర్పంచ్ సంగెం గణేష్, పోలోజు వెంకట చారి, బచ్చనబోయిన శంకర్, గుర్రం శ్రీరాములు, ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు

# ప్రజా రక్షణకే పోలీసుల నాకా బంది:ఎస్సై క్రాంతి కుమార్

తుంగతుర్తి, అక్టోబర్ 14,(ప్రజా జ్యోతి)



పోలీసులు ప్రజా రక్షణకు కట్టుబడి ఉంటారని, ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా భద్రత కల్పించడంలో భాగంగా నాకా బంది నిర్వహించినట్లు తుంగతుర్తి ఎస్ఐ క్రాంతి కుమార్ తెలిపారు.జిల్లా ఎస్పీ నర్సింహ ఆదేశాల మేరకు సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహారావు సూచనలతో తుంగతుర్తి సర్కిల్ పరిధిలోని పసునూరు శివారులో మంగళవారం పోలీస్ సిబ్బందితో కలిసి నాకా బందీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై క్రాంతి కుమార్ మాట్లాడుతూ...ప్రజా రక్షణకే పోలీసులు వాహనాల తనిఖీ చేస్తున్నట్లు తెలిపారు.పోలీసుల ప్రధాన లక్ష్యం కేవలం నేరాలను నివారించడమే కాదని ప్రజలందరికి సురక్షిత వాతావరణాన్ని కల్పించడమేనన్నారు. ప్రజల సహకారంతో మండలంలో మత్తుపదార్థాల నివారణ, శాంతి భద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తుందన్నారు. ప్రజల భద్రత, నేరాలను నియంత్రించడం, నైతిక పోలీసింగ్ ను ప్రోత్సహించడం లక్ష్యం అన్నారు. నాకా బంది లో ప్రతి వాహనానికి క్షుణ్ణంగా తనిఖీ చేయడంతో పాటు ఫింగర్ ప్రింట్ డివైస్ ద్వారా వేలిముద్రలు సేకరించినట్లు ఎస్సై తెలిపారు. ఈ తనిఖీల్లో తుంగతుర్తి పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పంటలు ఎండుతున్న పట్టించుకునే నాధుడు కరువు

## నెల రోజులుగా లిఫ్ట్ నీళ్లు రాక ఎండిపోతున్న పంటలు

## కాలిపోయిన లిఫ్ట్ ట్రాన్స్ఫార్మర్, రిపేరుకొచ్చిన మోటర్లు

## వర్షపు నీళ్లతో వ్యవసాయం సాగు చేస్తున్న రైతులు

## నెర్రెలు బారిననేల, ఎండుతున్న వరి పైరు

## లక్షల్లోఅప్పులు తెచ్చి పంటపెట్టుబడి పెట్టి సేద్యం చేసిన కౌలు రైతుల కన్నీటి ఘోష

## ఆకుపాముల కోదండరామస్వామి లిఫ్టు ఎత్తిపోతల పథకం పరిధిలోని రైతుల ఆవేదన



స్థానిక అధికార యంత్రాంగం మరియు లిఫ్ట్ నిర్వహకులు లిఫ్ట్ ట్రాన్స్ఫార్మర్ మరియు మోటార్లు రిపేరు చేసి సాగునీళ్ళు అందించడంలో నేటికీ నిర్లక్ష్యం వహిస్తున్నారు, ఇప్పటికైనా అధికారులు మరియు స్థానిక ఎమ్మెల్యే స్పందించి లిఫ్ట్ ట్రాన్స్ఫార్మర్ మరియు మోటర్లు రిపేరు చేయించి సాగునీళ్లు అందించి ఎండుతున్న పచ్చని పంట పొలాలను కాపాడాలని పలువురు రైతులు కోరుతున్నారు.

**మునగాల, అక్టోబర్ 14 (ప్రజా జ్యోతి):**

పచ్చని పంటలు ఎండిపోతున్న పట్టించుకునే నాధుడు కరువు అవడంతో ఆరుగాలం కష్టపడి అప్పులు తెచ్చి వ్యవసాయం సేద్యం చేస్తున్న రైతులు అష్ట కష్టాలు పడుతున్న సంఘటన మండల పరిధిలోని ముకుందాపురం గ్రామ శివారులో ఆకుపాముల



కోదండ రామస్వామి లిఫ్ట్ ఎత్తిపోతల పథకం పరిధిలో నెలకొన్నది, గతనెల రోజులుగా లిఫ్ట్ ట్రాన్స్ఫార్మర్ మరియు మోటర్లు కాలిపోవడంతో లిఫ్ట్ ద్వారా పంట పొలాలకు సాగునీళ్లు అందించడంలో అధికారుల నిర్లక్ష్యం మూలాన పచ్చని పొలాలకు సాగు నీళ్లు లేక, లిఫ్టు పరిధిలోని రైతులు ఈమధ్య కురిసిన వర్షం నీళ్లతోటే సాగుచేస్తూ కాలం వెళ్ళదీస్తున్నారు, వందలాది ఎకరాల్లో వరిపంట పైరు పొట్టదశలో ఉండగా సాగునీళ్లు లేక భూమి నెర్రెలు తేలడంతో పచ్చని పొలాలు ఎండిపోతున్నాయి, ఇంత జరుగుతున్న

### తక్షణమే సాగునీళ్ళు విడుదల చేసి ఎండుతున్న పంటలు కాపాడాలి..గడ్డం విజయ్, కౌలు రైతు

మునగాల గ్రామానికి చెందిన కౌలు రైతు గడ్డం విజయ్ ముకుందాపురం గ్రామ శివారులో 10 ఎకరాల పొలం కౌలుకు తీసుకొని సేద్యం చేస్తుండగా, గత నెల రోజులుగా నీళ్ల లేక తన పంట పొలం పూర్తిగా ఎండిపోయే దశలో ఉన్నదని, ఒకటి రెండు రోజుల్లో లిఫ్ట్ పంపుల ద్వారా సాగునీళ్లు విడుదల చేయకపోతే పొట్ట దశలో ఉన్న తన వరి పంట పూర్తిస్థాయిలో ఎండిపోతుందని ఇప్పటికే మూడు లక్షల రూపాయలు అప్పులు తెచ్చి తాను వ్యవసాయం చేస్తున్నానని తనలాగే సన్న చిన్న కారు రైతులు మరియు కౌలు రైతులు అనేకమంది సాగునీళ్లు లేక తమ పంటలు ఎండిపోయి ఇబ్బందులు పడుతున్నారని, కావున తక్షణమే స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి మరియు అధికారులు స్పందించి లిఫ్ట్ మోటర్లు రిపేరు చేయించి సాగునీళ్లు అందించాలని డిమాండ్ చేశారు.

### రెండు రోజుల్లో సాగునీళ్ళు అందిస్తాం. డి ఈ ఆనంద్

మండల పరిధిలోని ఆకుపాముల గ్రామ శివారులోని కోదండ రామస్వామి ఎత్తిపోతల పథకం ట్రాన్స్ఫార్మర్ మరియు మోటర్లు కాలిపోవడంతో గత 20 రోజులుగా సాగునీళ్లు అందించడంలో ఇబ్బందులు తలెత్తిన మాట వాస్తవమేందని, ఇప్పటికే కాలిపోయిన ట్రాన్స్ఫార్మర్ స్థానంలో కొత్త ట్రాన్స్ఫార్మర్ అమర్చడం జరిగింది, మోటార్లు కాలిపోయి ఇబ్బంది తలెత్తడంతో రిపేర్లు చేస్తున్నాము, గత మూడు రోజులుగా ట్రాన్స్ఫార్మర్ మరియు మోటర్లు అమర్చేందుకు సిబ్బంది పనిచేస్తున్నారని, ఒకటి రెండు రోజుల్లో పూర్తిస్థాయిలో రిపేర్లు చేసి రైతులకు సాగునీళ్లుఅందిస్తాం.



# కాంగ్రెస్ జిల్లా అధ్యక్ష పదవిని ఎస్ సి లకు ఇవ్వాలి



**హాలియా,అక్టోబర్14(ప్రజా జ్యోతి) :**

కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్ష పదవి టిపిసిసి జనరల్ సెక్రటరీ కొండేటి మల్లయ్య కు కేటాయించాలని ఏఐసీసీ పరిశీలకుడు మహంతి బిస్వాల్ ను నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎస్సీ సెల్ నాయకులు కలిసి వినతి పత్రం సమర్పించారు.ఏఐసీసీ సెక్రటరీ మహంతి బిస్వాల్ జిల్లా అధ్యక్ష పదవి ఎంపికపై మంగళవారం నాగార్జునసాగర్ నియోజకవర్గ కార్యకర్తల అభిప్రాయ సేకరణ సమావేశానికి నాగార్జునసాగర్ కు విచ్చేసిన ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి జిల్లా కాంగ్రెస్ పార్టీలో వివిధ స్థాయిలో పార్టీ బాధ్యతలు,ప్రజా ప్రతినిధిగా పలు పదవులు చేపట్టిన కొండేటి మల్లయ్యకు జిల్లా అధ్యక్ష పదవి చేపట్టేందుకు అవకాశం కల్పించాలని మహంతికి వినతి పత్రం అందజేశారు.కార్యక్రమంలో ఆలంపల్లి జానయ్య,నకిరేకంటి సైదులు మాదిగ,బూడిద విజయ్, తక్కెళ్ళపల్లి సైదులు,కొండ భాస్కర్, వీరయ్య,మెండే వెంకన్న,పోలే రవి, ఎడపల్లి రంజిత్,గార్లపాటి గోవర్ధన్, అనుముల అంజి,నరేందర్, సింగారపు నగేష్,పోలే మధు,శేఖర్, కొండల్,రమేష్ ,శ్రీరాములు, రామంజి,వెంకన్న,నాగరా పాల్గొన్నారు.

# తురక కాశల సమస్యలను రాహుల్ దృష్టికి తీసుకువెళ్లండి

సంస్థాన్ నారాయణపురం, అక్టోబర్ 14, (ప్రజాజ్యోతి) : పేదరికంలో మగ్గుతున్న తురక కాశల సమస్యలను కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ దృష్టికి తీసుకువెళ్లాలని ఎంపీ ఇమ్రాన్ మసూద్ ను తురక కాశ ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు షేక్ బడే సాబ్ కోరారు. త్వరగా కాషా సంఘం నాయకులతో కలిసి ఢిల్లీలో కాంగ్రెస్ ఎంపీ ఇమ్రాన్ మసూద్ ను కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో తురక కాజా కులాలకు చెందిన వారు అతి పేదరికంలో గడుపుతున్నారని తెలిపారు. ఎందరో రాళ్లు కొడుతూ కాళ్లు చేతులు విరిగి వికలాంగులుగా మారిపోతున్నారని, బండలు పైన పడి అనేకమంది చనిపోతున్నారని తెలిపారు. కుటుంబాలను పోషించుకోవడానికి రాళ్లు కొట్టే పనులను చేస్తున్నట్లు తెలిపారు. తమ కుటుంబాలకు ప్రతి సంవత్సరం బడ్జెట్లో 100 కోట్లు కేటాయించి ఆదుకోవాలని కోరారు. విషయాలను తెలంగాణ రాష్ట్రంలోని రాజకీయ నాయకులందరినీ కలిసి విన్నవించినట్టు తెలిపారు. అయినా స్పందన సరిగ్గా లేదని తెలిపారు. అందుకే ఢిల్లీ లో రాహుల్ గాంధీ దృష్టికి తీసుకువెళ్లాలని ఎంపీ ఇమ్రాన్ మసూద్ ను కోరారు. స్పందించిన ఎంపీ మీ సమస్యలను ప్రియాంక గాంధీతో చర్చిస్తానని హామీ ఇచ్చారు. అక్టోబర్ 31 నాడు తాను హైదరాబాదుకు వస్తున్నానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మీ సమస్యలను ప్రత్యేకంగా చర్చిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ షరీఫ్, లీగల్ అడ్వైజర్ సయ్యద్ యామిన్ భాష, రాష్ట్ర ఉపాధ్యక్షుడు వలి, సలహాదారుడు నజీర్, నల్లగొండ జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహీం, భువనగిరి అధ్యక్షుడు కరీం, మేడ్చల్ అధ్యక్షుడు మౌలానా, మహబూబ్నగర్ అధ్యక్షుడు జుబేర్, ఖమ్మం అధ్యక్షుడు ఇమామ్ తదితరులు పాల్గొన్నారు.



# మద్యం సేవించి పట్టుబడిన రాజేష్ కు రెండు రోజుల శిక్ష విధించిన నిడనూరు కోర్ట్

### మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం

### పట్టణ ఎస్ఐ ముత్తయ్య

నాగార్జునసాగర్ అక్టోబర్ 14 (ప్రజా జ్యోతి)



నాగార్జునసాగర్ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం తాగి వాహనం నడిపి రాయనూతల రాజేష్ కు మంగళవారం నిడమనూరు కోర్టు రెండు రోజుల జైలు శిక్ష విధించారు,నాగార్జునసాగర్ పట్టణ ఎస్ఐ ముత్తయ్య తెలిపిన వివరాల ప్రకారం తెలంగాణ సరిహద్దు ప్రాంతం చెక్ పోస్ట్ వద్ద వాహనాలు తనిఖీలు నిర్వహిస్తుండగా మద్యం సేవించి వాహనం నడుపుతున రాజేష్ అనే వ్యక్తి ని అదుపులోకి తీసుకోవడం జరిగింది,ఆంధ్రప్రదేశ్,పల్నాడు జిల్లా,వెల్దుర్తి,గ్రావనికిచెందిన,ం ాయనూతల రాజేష్,తండ్రి వెంకటయ్య,ను నిడమనూరు కోర్టులో,ప్రవేశపెట్టగా,కోర్టు మెజిస్ట్రేట్ స్వప్న,రెండు రోజుల జైలు శిక్ష విధించడం జరిగిందని స్థానిక ఎస్ఐ తెలిపారు,సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు చేపడతామని హెచ్చరించారు,పట్టణంలో యువత మద్యం సేవించి వాహనాలు నడుపుతూ భయాందోళనకు గురి చేస్తే వారిపై చట్టరీత్యా కఠినంగా వ్యవహరిస్తామని ఆయన వెల్లడించారు,

# భార్య తో గొడవ పడి... వ్యక్తి అదృశ్యం

### నాగార్జునసాగర్ బ్రిడ్జి వద్ద బైక్, చెప్పులు లభ్యం

మిర్యాలగూడ.అక్టోబర్ 14, ( ప్రజాజ్యోతి ): కుటుంబ కలహాలతో భార్య తో గొడవ పడిన వ్యక్తి అదృశ్యం అయిన సంఘటన మంగళవారం మిర్యాలగూడ టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో వెలుగు చూసింది. ఎస్సై రాంబాబు తెలిపిన వివరాల ప్రకారం పట్టణం లోని బంగారుగడ్డ కు చెందిన భాస్కర శ్రీనివాస్ కుమారుడు భాస్కర సాయిదీప్ ప్రైవేట్ ఉద్యోగం చేస్తూ చర్లపల్లికి చెందిన పల్లవి అనే యువతిని ప్రేమ వివాహం చేసుకున్నాడు.మిర్యాలగూడ



పట్టణంలోనే ఇందిరమ్మ కాలనీలో వేరు కాపురం ఉంటున్న వీరికి ఒక కుమారుడు.కాగా ఈ నెల 6వ తేదీ భార్య భర్తలు తగాదా పడ్డారు. గొడవ విషయం తండ్రికి ఫోన్ చేసి చెప్పగా దంపతులిద్దరినీ బంగారుగడ్డలోని సొంత ఇంటికి రమ్మనిపిలిచాడు. భార్యని ఇంటి ముందు దింపిన సాయిదీప్, బైక్ పై వెళ్లి పోయాడు.అప్పటి నుండి ఎంతకీ ఫోన్ ఎత్తక పోవడంతో బంధు మిత్రులను విచారించిన తండ్రి ఆచూకీ తెలియక పోవడం తో టూ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కాగా నాగార్జున సాగర్ లోని బ్రిడ్జి వద్ద మంగళవారం సాయి దీప్ (29) బైక్,చెప్పులు లభించినట్లు పోలీసులు తెలిపారు.మృతదేహం దొరకక్కపోవడంతో సాయిదీప్ నదిలో దూకి ఆత్మహత్య కు పాల్పడ్డాడా,లేక తప్పి పోయాడా అనే కోణంలో విచారణ జరుపుతున్నట్లు ఎస్సై పేర్కొన్నారు. సాయి దీప్ సమాచారం తెలిసిన వెంటనే సెల్ నెంబర్లు 8712670150, 9966 4981 85 లకు సమాచారం అందజేయాలని కోరారు.

# బీసీ 42 శాతం రిజర్వేషన్లు తొమ్మిదో షెడ్యూల్లో కేంద్రం ప్రభుత్వ చేర్చాలి

## రజకుల రక్షణ చట్టం ఏర్పాటు చేయాలి : పైళ్ళ ఆశయ్య

చిట్యాల అక్టోబర్ 14 (ప్రజా జ్యోతి ప్రతినిధి):



తెలంగాణ రజక వృత్తిదాల సంఘం చిట్యాల మండల ముఖ్య కార్యకర్తల సమావేశం ఐత రాజు యాదయ్య అధ్యక్షతన సమావేశం జరిగింది జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ళ ఆశయ్య మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 75



ఏండ్లు గడచిన కూడా రజక వృత్తిదారులు ఆర్థిక, సామాజిక, రాజకీయంగా తీవ్రంగా వెనుకబడి ఉన్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్ బిల్లుపై స్టే రావడం బలహీనవర్గాల నిరాశపరిచిందని ఆందోళన వ్యక్తం చేశారు. 42 శాతం బీసీ బిల్లుని తొమ్మిదో షెడ్యూల్లో చేర్చాలని కేంద్ర బిజెపి సర్కార్ స్పందించాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో బిల్లు ఆమోదించి, ప్రత్యేక ఆర్డినెన్స్ గవర్నర్ కు పంపి మూడు నెలలుగా గడిచినా కూడా సంతకం చేయకుండా కాలయాపన చేయడంతో బీసీ రిజర్వేషన్ల బిల్లు జీ. వో 9 ద్వారా అమలు చేయడానికి ప్రయత్నం చేస్తే అది నిలబడకుండా పోయిందని దీనికి పూర్తి బాధ్యత కేంద్ర బిజెపి ప్రభుత్వం



వహించాలని, డిమాండ్ చేశారు. బీసీ బిల్లుకు అడ్డుపడుతుందని బిజెపిని బీసీ వర్గాలంతా గ్రామ గ్రామాన అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా రజక వృత్తిదారులకు స్థానిక సంస్థల రిజర్వేషన్లలో ప్రత్యేక ప్రాధాన్యత కల్పించాలని అందుకు వర్గీకరణ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రజకుల పై కుల వివక్షతను అరికట్టాలని ప్రత్యేక రక్షణ చట్టం చేయాలని కామారెడ్డి బీసీ డిక్లరేషన్ వృత్తిదారులకు ఇచ్చిన హామీలన్నిటిని అమలుకు భవిష్యత్తులో గ్రామ, గ్రామాన ఉద్యమించాలని రజకులకు పిలుపునిచ్చారు. చెరుకు పెద్దలు జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ ఉచిత విద్యుత్ పథకం పెండింగ్ బిల్లులకు ప్రభుత్వం వెంటనే సబ్సిడీ విడుదల చేయాలని, 50 ఏళ్లు నిండిన వృత్తిదారులకు ప్రత్యేక పెన్షన్ ఏర్పాటు చేయాలని, డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఐతరాజు నరసింహ, చిట్యాల పట్టణ లాండ్రీ వృత్తిదారుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు, అక్కెనపల్లి నాగయ్య, ఐతారాజు యాదయ్య, అమరోజు రాములు, పాలమాకుల అర్జున్, ఐత రాజు సైదులు, నలపరాజు శేఖర్, అమ్మా రోజు నవీన్, ఐతారాజు బిక్షం, ఐతారాజు నరసింహ, నడిగోటి శివలింగం, తదితరులు పాల్గొన్నారు.

# రిజర్వేషన్లకై బిసిలు పార్టీలకతీతంగా పోరాడాలి

### - బహుజన ప్రజాశక్తి రాష్ట్ర కన్వీనర్ నల్ల లక్ష్మణ్

భూదాన్ పోచంపల్లి, అక్టోబర్ 14 (ప్రజాజ్యోతి)

తెలంగాణ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ప్రకటించిన తరువాతనే స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వయించాలని అందుకు బిసిలు పార్టీలకతీతంగా పోరాడాలని బహుజన ప్రజాశక్తి రాష్ట్ర కన్వీనర్ నల్ల లక్ష్మణ్ డిమాండ్ చేశారు. పట్టణ కేంద్రంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వనికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే సుప్రీంకోర్టులో తమ బలమైనా వాదనలు వినిపించి రిజర్వేషన్లు సాధించాలని అన్నారు. రాష్ట్రంలో 4శాతం లేని ఓసీలకు 10 శాతం రిజర్వేషన్ అమలుపరుస్తుంటే బీసీలకు అన్యాయం చేయడం



మంచిదికాదని బీసీలు అంతా ఏకతాటిపైకి వచ్చి ఉద్యమించాలని అందుకు బహుజన ప్రజాశక్తి సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని అన్నారు. అలాగే ఎస్సిలకు కూడా జనాభా ప్రాతిపదికన దక్కాల్సిన రిజర్వేషన్లు ప్రభుత్వం కల్పించాలని కోరారు.

# స్కూల్ బస్సును ఢీ కొట్టిన లారీలు .. తప్పిన ప్రమాదం

వేములపల్లి అక్టోబర్ 14 ప్రజాజ్యోతి

రెండు లారీలు స్కూల్ బస్సును ఢీ కొట్టిన సంఘటన మంగళవారం శెట్టిపాలెం సమీపంలో అద్దంకి నార్కెట్పల్లి రహదారిపై చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే మిర్యాలగూడ పట్టణంలోని ఆదిత్య పాఠశాలకు చెందిన స్కూల్ బస్సు మండలంలోని విద్యార్థులను తీసుకురావడానికి వెళ్తు శెట్టి పాలెం క్రాస్ రోడ్ వద్ద యూటర్న్ తీసుకుంటుండగా హైదరాబాద్ వైపు వెళ్తున్న కంటైనర్ వెనుక నుండి ఢీ కొట్టింది. అదే సమయంలో హైదరాబాదు నుండి మిర్యాలగూడ వైపు వస్తున్న లారీ ముందు భాగాన్ని ఢీ కొట్టింది. ఏకకాలంలో బస్సు వెనుక ముందు భాగాలను లారీలు ఢీకొట్టడంతో బస్సు డ్రైవర్ ఇరుక్కు పోయాడు. స్థానికులు, పోలీసుల సహాయంతో బయటకు లాగి ఆసుపత్రికి తరలించారు. డ్రైవర్ కు స్వల్ప గాయాలు అయ్యాయి. ప్రమాద సమయంలో విద్యార్థులు లేకపోవడంతో ప్రమాదం తప్పిందని ఊపిరి పీల్చుకున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



# రైతుల వద్ద కొనుగోలు చేసిన ధాన్యాన్ని ట్యాబ్ ఎంట్రీ చేసి మిల్లులకు రవాణా చేయాలి

**వలిగొండ అక్టోబర్ 14(ప్రజాజ్యోతి ప్రతినిధి):**





రైతులవద్ద కొనుగోలు చేసిన ధాన్యాన్ని ట్యాబ్ ఎంట్రీ చేసిన తర్వాతనే మిల్లులకు రవాణా చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు.మంగళవారం మండలంలోని వెల్వర్తిలో, మండలకేంద్రంలోని మార్కెట్ కార్యాలయంలో రైతులు నిల్వ చేసిన ధాన్యం సోమవారం వేకువజామున కురిసిన భారీ వర్షానికి తడిసిపోవడంతో ఆయన పరిశీలించి మాట్లాడుతూ మండలంలో వరి కోతలు ప్రారంభమైనందున కొనుగోలు కేంద్రాలు నిండిపోయాయి.సోమవారం కురిసిన వర్షానికి తడిసిపోయిన ధాన్యాన్ని స్థానిక ఎమ్మెల్యే పరిశీలించి కొనుగోళ్లు ప్రారంభించాలని ఆదేశించడంతో జిల్లా కలెక్టర్ ఆదేశాలమేరకు ధాన్యాన్ని పరిశీలించమని,కొనుగోలు కేంద్రాలు తొందరలో ప్రారంభిస్తామని, తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేస్తామని అన్నారు.రైతులు ఎవ్వరు ఆందోళన చెంద వలసిన అవసరం లేదని అన్నారు.అనంతరం మార్కెట్ కార్యాలయంలో ధాన్యం కొనుగోలుపై అధికారులతో సమీక్ష రైతులు కొనుగోలు కేంద్రాలలో నిల్వ చేసిన ధాన్యాన్ని రిజిస్టర్లో సీరియల్ నంబర్ నమోదు చేసి కొనుగోళ్లు ప్రారంభించాలని అన్నారు.రైతులవద్ద నాణ్యత పరిశీలించి కొనుగోలు చేసిన ధాన్యం రవాణాలో లారీలు సమకూర్చుకొని నాణ్యత పరిశీలించి కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎగుమతి చేసిన వెంటనే రైతు, డ్రైవర్, ఏ ఈఓ,కొనుగోలు కేంద్ర నిర్వాహకులు లారీ వద్ద ఫోటో దిగి ట్రక్ షీట్ తో ట్యాబ్ ఎంట్రీ చేయాలని ఆదేశించారు.రైతులకు కొనుగోలు కేంద్రాలలో కనీస సౌకర్యాలు టెంట్, మంచినీటి వసతి కల్పించాలని అన్నారు.ట్యాబ్ ఎంట్రీ వల్ల రైతులకు 2,3 రోజులలో ధాన్యం డబ్బులు బ్యాంకు ఖాతాలలో జమ అవుతాయని అన్నారు.ధాన్యం కొనుగోళ్లలో అధికారులు అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు అని అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మెన్ భీమా నాయక్, సివిల్ సప్లై జిల్లా మేనేజర్ హరికృష్ణ, తహశీల్దార్ దశరథ,మండల వ్యవసాయ అధికారి అంజనీదేవి, మండల సివిల్ సప్లై అధికారి బలమని,వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణపనులు వేగవంతం చేయాలి





**వలిగొండ అక్టోబర్ 14(ప్రజాజ్యోతి ప్రతినిధి):**

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని స్థానిక ఎంపిడిఓ జలంధర్ రెడ్డి లబ్ధిదారులకు తెలిపారు.మంగళవారం మండలంలోని నాగారం నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పనులను ఆయన పరిశీలించి ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని తెలిపారు.అనంతరం సోమవారం కురిసిన భారీ వర్షానికి ఎదుల్లగూడెం సమీపంలో రైల్వే అండర్ పాసులో నీరు నిలిచి ప్రయాణికుల రాకపోకలు నిలిచిపోవడంతో రైల్వే అధికారులతో సంప్రదించి నీటిని మోటారు సహాయంతో తోడివేశారు.

# కోర్టు స్టే ను నిరసిస్తూ.. మిర్యాలగూడలో బీసీల రాస్తారోకో

**మిర్యాలగూడ, అక్టోబర్ 14,( ప్రజాజ్యోతి ):**



రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లపై కోర్టు స్టే ఇవ్వడాన్ని నిరసిస్తూ మంగళవారం మిర్యాలగూడలో ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహం ఎదుట బిసి నాయకులు రాస్తారోకో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ మాట్లాడుతూ బీసీలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నేటికీ మోసం చేస్తూనే ఉన్నాయన్నారు. బీసీలపై ఎన్నికల సమయంలో మాత్రమే కపట ప్రేమలు చూపించి బీసీల ఓట్లు దండుకుంటున్నారే తప్ప బీసీలకురాజ్యాంగపరంగా దక్కవలసినటువంటి రిజర్వేషన్లకు ఏ రాజకీయ పార్టీ కూడా ముందుకు రాకపోవడం బాధాకరమన్నారు. బీసీలకు మద్దతుగా ప్రతి రాజకీయ పార్టీ ఉద్యమానికి సిద్ధం కాకపోతే ఆయా రాజకీయ పార్టీ కార్యాలయాల ఎదుట బీసీలు పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ప్రతి రాజకీయ పార్టీలో ఉన్నటువంటి బీసీలు కుల సంఘాలు ఉద్యమానికి ముందుకు రావాలని ఆయన కోరారు.బీసీల ఉద్యమం తోనే భవిష్యత్తు రాజకీయాలు ఉంటాయి కాబట్టి బీసీ లందరూ సంఘటితంగా ముందుకు వచ్చి తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా ఉన్న బీసీలు రాజ్యాధికారం దక్కించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పోల గాని వెంకటేష్ గౌడ్, జక్కా నాగేశ్వరరావు,ఎర్రబెల్లి గంగాధర్, పట్టేటి రమేష్, వీరస్వామి, శంకర్, శ్యామ్, సురేష్, ఉపేందర్, నవీన్, సిద్ధం రాజు పాల్గొన్నారు.

## డీసీసీ అధ్యక్ష పదవి ఎస్సీ సామాజిక వర్గానికి కేటాయించాలని ఏఐసీసీ అబ్జర్వర్ మహంతి బిస్వాల్ కి వినతి పత్రం

**నాగార్జునసాగర్ అక్టోబర్ 14 (ప్రజా జ్యోతి)**

డిసిసి అధ్యక్ష పదవి ఎస్సీలకు కేటాయించాలని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నాయకులు మంగళవారం ఏఐసీసీ అబ్జర్వర్ మహంతి బిస్వాల్ కి వినతి పత్రం అందజేశారు,నాగార్జునసాగర్ విజయ విహార్ అతిథి గృహంలో ఏర్పాటుచేసిన కాంగ్రెస్ పార్టీ జెసిసి సమావేశంలో నల్గొండ డిసిసి అధ్యక్ష పదవిని ఎస్సీ సామాజిక వర్గానికి కేటాయించాలని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నియోజకవర్గ నాయకులు కోరారు అలాగే టిపిసిసి జనరల్ సెక్రటరీ కొండేటి మల్లయ్య కు కేటాయించాలనిఏఐసీసీ అబ్జర్వర్ మహంతి బిస్వాల్ కి వినతి పత్రం అందజేశారు,ఈ కార్యక్రమంలో అల్లంపల్లి జానయ్య,నకరేకంటి సైదులు,మంద రఘువీర్ బిన్నీ,బూడిద విజయ్,తక్కలపల్లి సైదులు, కొండ భాస్కర్, వీరయ్య,మెండే వెంకన్న,పోలే రవి,ఎడవల్లి రంజిత్,గార్లపాటి గోవర్దన్,అనుముల అంజి,నరేందం ",సింగారపు నాగేష్,పోలే మధు,శేఖర్, కొండల ",రమేష్,శ్రీరాములు, రామాంజి,వెంకన్న, నాగరాజు,అనిల్, విజయ్ పాల్గొన్నారు.



# చేనేత జాతి చైతన్యం కోసం సమాయత్తం

## సంక్రాంతికి తెలంగాణ చేనేత కళాకారుల మేళా

## రాష్ట్ర చేనేత ఐక్య వేదిక అధ్యక్షులు రాపోలు వీర మోహన్

**రామన్నపేట,అక్టోబర్ 14 ప్రజా జ్యోతి**

చేనేత జాతి చైతన్యం కోసం సమాయత్తం అవ్వాలని దాని కోసం అన్ని జిల్లాలు పర్యటించి అందరిని ఆహ్వానించే ప్రయత్నం చేస్తానని తెలంగాణ రాష్ట్ర చేనేత ఐక్య వేదిక అధ్యక్షులు రాపోలు వీర మోహన్ ఓ ప్రకటనలో తెలిపారు. మంగళవారం నాడు స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ తెలంగాణ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్ లో సంక్రాంతి తర్వాత తెలంగాణ చేనేత కళాకారుల మేళా నిర్వహిస్తామని ప్రాచీన కళ చేనేత పరిశ్రమ కార్మికుల సంక్షేమం కోసం రాష్ట్రం లో ఉన్న చేనేత కళాకారులను, పద్మశాలి నాయకు లు, కవులు, కళాకారులు, రాజకీయ నాయకులు వివిధ హెూదాల లో ప్రభుత్వం లో ఉన్న అధికారు లను ఒకే వేదిక మీద తెచ్చి చేనేత భవిష్యత్తు గూర్చి పెద్దఎత్తున మేళా నిర్వహిస్తామని ఆయన వెల్లడించారు. చేనేతకు హితోదిక సహాయ సహకారాలు అందించే వివిధ సామాజిక స్పృహ ఉన్న నేతలన కూడా ఆహ్వానిస్తామని తెలియజేశారు. రాష్ట్రంలో ఉన్న అన్ని పార్టీల చేనేత విభాగాల పెద్దలు చేనేత కార్మిక సంఘాలు అందరిని కలుపుకుని పెద్ద ఎత్తున సభ నిర్వహణ జరుగుతుందని ఆయన వెల్లడించారు.



# ఐద్వా జాతీయ మహాసభల కరపత్రాలు పంపిణీ

మిర్యాలగూడ, అక్టోబర్ 14,( ప్రజాజ్యోతి ):



జనవరి 25 నుంచి 28 వరకు హైదరాబాదులో జరిగే అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమాఖ్య (ఐద్వా) జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి కోరారు. మంగళవారంమిర్యాలగూడ పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ లో ఐద్వా జాతీయ మహాసభల కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలో మహిళలకు రక్షణ లేకుండాపోయిందని అన్ని రంగాలలోమహిళల పట్ల వివక్షత లైంగిక దాడి జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. సమాజం లో మహిళల పట్ల చిన్నచూపు ఉందని ప్రభుత్వాలు మహిళలకు రక్షణ కల్పించే విధంగా చట్టాలు తీసుకురావాలని డిమాండ్ చేశారు.చట్టసభ లలో మహిళలకు 50 శాతం రిజర్వేషన్ అమలు చేయడంతోపాటుమహిళలు అన్ని రంగాలలో రాణించే విధంగా ప్రోత్సహించాలని కోరారు. మహిళలు సామాజిక, ఆర్థిక రంగాలలో అభివృద్ధి చెందాలని సూచించారు.దేశవ్యాప్తంగా మహిళలపై జరుగుతు న్న సంఘటనలపై ఈ జాతీయ మహాసభలలో చర్చించి భవిష్యత్తు కార్య చరణరూపొందించనున్నట్లు తెలిపారు. దేశ నలుమూలల నుండి సుమారు 1000 మంది మహిళలు ఈ మహాసభలకు హాజరవుతారని తెలిపారు.ఈమహాసభలను చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ కార్యదర్శి మనుల అరుణ అధ్యక్షురాలు కొంపెల్లి కౌసల్య, సభ్యులు జి మణెమ్మ, డి.లలిత,ఎన్. నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# వానాకాలం ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో మిల్లర్లు పూర్తి సహకారం అందించాలి

**రైతులు నాణ్యతా ప్రమాణాలతో ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి మిల్లులకు పంపించే విధంగా జిల్లా యంత్రాంగం తరపున అన్ని చర్యలు తీసుకోవాలని**

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**2025- 26 ఖరీఫ్ ధాన్యం కొనుగోలు పై సంబంధిత శాఖల అధికారులు, జిల్లా రైస్ మిల్లర్ల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం**

నల్గొండ అక్టోబర్ 14 (ప్రజా జ్యోతి ప్రతినిధి):

రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వానాకాలం ధాన్యాన్ని



కొనుగోలు చేయడంలో మిల్లర్లు పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. మంగళవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో 2025- 26 ఖరీఫ్ ధాన్యం కొనుగోలు పై సంబంధిత శాఖల అధికారులు, జిల్లా రైస్ మిల్లర్ల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ వానాకలం ధాన్యం కొనుగోలులో రైతులు నాణ్యతా ప్రమాణాలతో ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి మిల్లులకు పంపించే విధంగా జిల్లా యంత్రాంగం తరపున అన్ని చర్యలు తీసుకుంటామని చెప్పారు. నాణ్యత ప్రమాణాల విషయంలో వ్యవసాయ విస్తరణ అధికారులు అన్ని మండలాలలో అందుబాటులో ఉండి రైతులకు అవగాహన కల్పించాలని చెప్పారు. నాణ్యత ప్రమాణాలతో కూడిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వస్తే తక్షణమే మిల్లులకు పంపించే విధంగా చూడాలని, మిల్లర్లు తక్షణమే మిల్లులకు వచ్చిన ధాన్యాన్ని దిగుమతి చేసుకోవాలని కోరారు. ధాన్యాన్ని మిల్లులకు తరలించడంలో ట్రాన్స్పోర్టర్లు ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. హమాలీల సమస్య లేకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆమె అధికారులను ఆదేశించారు. వానాకాలం ధాన్యం కొనుగోలు లో భాగంగా రైస్ మిల్లర్లు 5 రోజుల్లో బ్యాంకు గ్యారంటీలు సమర్పించాలని కోరారు. మిల్లర్లకు సంబంధించిన సమస్యలన్నింటిని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ధాన్యం మద్దతు ధరపై రూపొందించిన గోడపత్రికలను ఆవిష్కరించారు. జిల్లా రైస్ మిల్లర్ల సంఘం తరపున ప్రజల ఆరోగ్య సంక్షేమానికై ఎక్స్ రే యంత్రాన్ని అందించడం పట్ల జిల్లా కలెక్టర్ రైస్ మిల్లర్లను అభినందించారు. రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో, అలాగే మిల్లుల వద్ద రైతుల నుండి కమిషన్



తీసుకున్నట్లు దృష్టికి వస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు. నాణ్యత ప్రమాణాలతో కూడిన ధాన్యాన్ని రైతులు తీసుకురావాలని, ఆ విధంగా రైతులకు అవగాహన కల్పించాలని అధికారులతో కోరారు. ఈ సందర్భంగా రైస్ మిల్లర్ల అధ్యక్ష, కార్యదర్శులు, ప్రతినిధులు శ్రీనివాస్, నారాయణ, భద్రాద్రి, యాదగిరి, తదితరులు మాట్లాడుతూ పూర్తి నాణ్యత ప్రమాణాలతో కూడిన ధాన్యాన్ని కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలని, పెండింగ్ లో ఉన్న ట్రాన్స్పోర్ట్ చార్జీలను ప్రభుత్వం ద్వారా వెంటనే చెల్లించే ఏర్పాటు చేయాలని, గోదాముల్లో బియ్యం నిల్వ ఉంచేందుకు కేటాయింపులు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేష్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ గోపికృష్ణ, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, మార్కెటింగ్ ఏడి ఛాయాదేవి, మిల్లర్ల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# ఉచిత గాలికుంటు టీకాలు



నేరేడుచర్ల అక్టోబర్ 14 ప్రజా జ్యోతి

రేపటి నుండి నెల రోజుల పాటు నేరేడుచెర్ల మండలంలోని అన్ని గ్రామాల్లో,మూడు నెలల వయస్సు దాటిన ఆవులు మరియు గేదెలకు 7వ విడత ఉచిత గాలికుంటు (%ఖీవీణ%) టీకా కార్యక్రమం నిర్వహించబడుతునట్లు పెంచికల్ దిన్న ప్రాథమిక పశువైద్య డా.నరేష్ తెలిపారు.సిబ్బందితో కలిసి నాలుగు పశు వైద్య బృందాలను ఏర్పాటు చేసి ఈ కార్యక్రమం చేపడుతు న్నామన్నారు.నెల రోజుల పాటు ప్రతి గ్రామాన్ని సందర్శించి, మూడు నెలల వయస్సు పైబడిన గేదెలు మరియు గోజాతి పశు వులకు వ్యాధి నిరోధక టీకాలు వేయడం జరుగుతుంది. అందువల్ల రైతు సోదరులు తమ పశువులకు టీకాలు వేయించు కొని, గుర్తింపు కోసం చెవిపోగు వేయించుకొని, "భారత్ పశు ధన్ యాప్" లో నమోదు చేసుకుని గాలికుంటు వ్యాధి రహిత వాతావరణం కొనసాగించటానికి సహకరించాలని కోరారు.

# బాలికలు అన్ని రంగాల లో ముందుండాలి

- బాలికల సంరక్షణ ఎంతో అవసరం

**- జనపల్లి గురుకుల పాఠశాలలో అవగాహన సదస్సు**

**- హాజరైన ప్యానల్ అడ్వకేట్ మామిడి వెంకట్ రెడ్డి**

**రామన్నపేట, అక్టోబర్ 14 ప్రజా జ్యోతి**

బాలికల అన్ని రంగాలలో ముందుండాల ని, సంరక్షణ ఎంతో అవసరమని మామిడి వెంకట్ రెడ్డి అన్నారు. మంగళవారం నాడు మండల పరిధిలోని తెలంగాణ గురుకుల పాఠశాల %ం% కళాశాల నందు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ యాదాద్రి





భువనగిరి జిల్లా వారి ఆదేశాలనుసారం, మండల న్యాయ సేవా అధికార సంస్థ రామన్నపేట అధ్వర్యంలో పాఠశాల ఇంఛార్జి ప్రిన్సిపల్ నాగమణి సమక్షంలో లీగల్ ఎయిడ్ క్లినిక్ ను సందర్శించి, ప్యానల్ అడ్వకేట్ మామిడి వెంకట్ రెడ్డి, లీగల్ సెల్ సభ్యులు బత్తుల గణేష్, కానుగంటి శ్రీశైలం లు కలిసి అంతర్జాతీయ బాలికల హక్కుల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకి అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ అవగాహన సదస్సు కి మొత్తం 460 విద్యార్థులు హాజరైనారు. హాజరైన విద్యార్థులకి బాలికల చట్టాలు, బాల్య వివాహాలు, పోక్సో చట్టం, మహిళల రక్షణ, సంరక్షణ, విద్య, వైద్యం, సమాన హక్కులు, లింగ వివక్ష, తదితర అంశాలపై అవగాహన కల్పించడం కల్పించారు. అనంతరం విద్యార్థులకి కల్పిస్తున్న వసతులు, సౌకర్యాలు, భోజన సదుపాయం పరిశీలించి, చదువు తో పాటు చట్టాలపై అవగాహన ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ నుండి రాఘవేందర్, వెంకట్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# గుంతల మయంగా పట్టణ రోడ్లు...మరమ్మత్తులు చేపట్టాలంటూ కమిషనర్ కు బిజెపి నాయకుల వినతి





**మిర్యాలగూడ, అక్టోబర్ 14,( ప్రజాజ్యోతి ):**

పట్టణంలో గుంతల మయంగా మారిన రోడ్లపనమ్మత్తులు చేపట్టాలంటూ మంగళవారం బిజెపి నాయకులు మున్సిపల్ కమిషనర్ జి. శ్రీనివాస్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్ష కార్యదర్శులు బంటుగిరి, కొంగరి వెంకటరమణ కొంగరి వెంకటరమణ లు మాట్లాడుతూ పట్టణంలోని ఫ్లై ఓవర్ కింద, అండర్పాస్ రోడ్డులో భారీ గుంతలు ఏర్పడి ప్రయాణికులకు నరకం చూపిస్తున్నాయన్నారు. నిత్యం ఏదో ఒక ప్రమాదం జరిగి ప్రజలు గాయాల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తాత్కాలి కమ్మరమ్మతులు చేపట్టిన కొద్ది రోజులకి యధావిధిగా గుంతలు ఏర్పడి వాహనదారులు తీవ్ర ఇబ్బంది పడాల్సిన పరిస్థితి ఉంటుందన్నారు. ఇప్పటికైనా అధికారులు దృష్టి సారించి శాశ్వత మరమ్మత్తులు చేసి రోడ్లను మంచిగా చేసి పట్టణ ప్రజల ఇక్కట్లు తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మూల రాజిరెడ్డి, నక్క రవి, మేడి నవీన్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# మునుగోడు నియోజకవర్గానికి ప్రత్యేక రాజ్యాంగం ఉందా..?

**మీ మద్యం పాలసీ రాష్ట్రమంతా అమలు చేయగలరా..!**

**మునుగోడు ప్రజలు ఇతర ప్రాంతాల్లో వ్యాపారం చేయవద్దా**

**మీరు దేశం అంతాటా కాంట్రాక్టులు ఎందుకు చేస్తున్నారు..? అక్కడ స్థానికులు లేరా**

**ప్రతి ఎన్నికల్లో మద్యం, డబ్బులు ఏరులై పారించింది మీరే కదా**

**అప్పుడు ప్రజల ఆరోగ్యాలు, ఆర్థిక స్థితి గుర్తుకు రాలేదా**

**మీకు మంత్రి పదవి రాలేదనేగా మునుగోడులో మద్యం రాద్ధాంతం**

**ఇకపై ఎన్నికల్లో మద్యం డబ్బు పంచమని రాచకొండ శివలింగంపై ప్రమాణం చేస్తారా**

**మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి.. బిజెపి మండల అధ్యక్షుడు సుర్వి రాజు గౌడ్ సవాల్**

**సంస్థాన్ నారాయణపురం,**

అక్టోబర్ 14, (ప్రజాజ్యోతి) : రాష్ట్రంలో మునుగోడు నియోజకవర్గానికి ప్రత్యేక రాజ్యాంగం ఏమైనా ప్రవేశపెట్టారా..? మీకు మంత్రి పదవి రాలేదని మునుగోడులో మద్యం రాద్ధాంతం చేస్తున్నారా..! అని సంస్థాన్ నారాయణపురం మండల బిజెపి అధ్యక్షుడు సుర్వి రాజు గౌడ్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నిలదీశారు. గత రెండు రోజులుగా మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా మద్యం టెండర్లపై ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి టెండర్ దారులు ప్రత్యేక నిబంధనలు పాటించాలంటూ హెచ్చరికలు చేస్తున్నారు. స్థానికులే టెండర్లు వేయాలని, రోజుకు నాలుగు గంటలు మాత్రమే మద్యం విక్రయించాలని, సిట్టింగ్ రూములు, బెల్ట్ షాపులు నిర్వహించరాదని, ప్రజల ఆరోగ్యం కోసమే ఈ నిబంధనలు పాటించాలని సూచిస్తున్నారు. దీనికి స్పందించిన బిజెపి మండల కమిటీ అధ్యక్షుడు సుర్వి రాజు గౌడ్ మంగళవారం మాట్లాడుతూ కేవలం మంత్రి పదవి రానందుకే ముఖ్యమంత్రి పై కోపంతో మునుగోడు నియోజకవర్గ ప్రజలపై రాజగోపాల్ రెడ్డి అక్కసును వెళ్ళగకుతున్నారని విమర్శించారు. నియోజకవర్గ వ్యాప్తంగా వేలాది మంది ప్రజలు ఇతర ప్రాంతాలలో వ్యాపారాలు చేస్తున్నారని వారంతా ఈ నిబంధనలు పాటిస్తే మునుగోడు ప్రజలకు ఎక్కడ పనులు కూడా దొరకవని ఆందోళన వ్యక్తం చేశారు. అసలు ప్రతి ఎన్నికల్లో మద్యం డబ్బులు ఏరులై పారించిందే రాజగోపాల్ రెడ్డి అని విమర్శించారు. తన ఎన్నికలప్పుడు గుర్తుకురాని ప్రజల ఆరోగ్యం ఆర్థిక స్థితి మంత్రి పదవి రాకపోవడంతో గుర్తుకు వచ్చాయా అని ఎద్దేవా చేశారు. మీ మద్యం ప్రచారంతో మునుగోడు ప్రజలు ఎక్కడ కూడా పేరు చెప్పుకోలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. మీరు దేశమంతా తిరిగి వ్యాపారాలు కాంట్రాక్టులు చేసుకుంటారు కదా, అక్కడ స్థానిక ప్రజలు లేరా అని నిలదీశారు. మీకు ఒక న్యాయం ప్రజలకు ఒక న్యాయమా అని ప్రశ్నించారు. మునుగోడు నియోజకవర్గం లో మీరేమైనా ప్రత్యేక రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారా అంటూ ధ్వజమెత్తారు. మీకు నిజమైన చిత్తశుద్ధి ఉంటే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మీ పార్టీ నుంచి డబ్బులు మద్యం పంచమని రాచకొండ లోని శివలింగంపై ప్రమాణం చేస్తారా అని సవాల్ విసిరారు. మీకు ప్రజలపై చిత్తశుద్ధి ఉంటే మీ ముఖ్యమంత్రితో మాట్లాడి రాష్ట్రవ్యాప్తంగా మునుగోడు మద్యం పాలసీని ప్రవేశపెట్టాలని రాజగోపాల్ రెడ్డికి సుర్వి రాజు గౌడ్ సూచించారు.



# గిరిజనుల సమస్యలు పరిష్కరించే వరకు అధికార పార్టీపై పోరాటం కొనసాగుతుంది

## జూబ్లీహిల్స్ స్వతంత్ర అభ్యర్థి సపావట్ సుమన్ నాయక్

**మఠంపల్లి అక్టోబర్ 14 (ప్రజాజ్యోతి)**

తెలంగాణ రాష్ట్రంలో సుమారు 40 లక్షల జనాభా ఉన్నటువంటి సింగిల్ లార్జెస్ట్ కమ్యూనిటీ అయిన లంబాడాలకు మంత్రి పదవి ఇవ్వాలని జూబ్లీహిల్స్ స్వతంత్ర అభ్యర్థి సుమన్ నాయక్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో గిరిజన సమస్యలైన గుర్రంబోడు గిరిజన రైతులకు పట్టాలు, అదేవిధంగా గుర్రంపోడు గిరిజన రైతులపై లగచర్ల గిరిజనులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీని ఓడిస్తామని స్వతంత్ర అభ్యర్థి సుమన్ నాయక్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.నామినేషన్ ప్రక్రియ పూర్తయ్యలోపు సీఎం రేవంత్ రెడ్డి పై విషయాలపై స్పందించకుంటే కాంగ్రెస్ పార్టీని ఓడించడానికి విశ్వప్రయత్నం చేస్తామని లంబాడ జాతిని ఐక్యం చేస్తామని సుమన్ నాయక్ చెప్పారు.తక్షణం లంబాడీలకు హెూం శాఖ మంత్రి ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ కేంద్ర పెద్దలైన మల్లికార్జున్ కార్గే, రాహుల్ గాంధీ,సోనియా గాంధీ కి కూడా తమ వినతి పత్రాలను అందజేస్తామని తెలియజేశారు.ఇప్పటికైనా కాంగ్రెస్ హై కమాండ్ లంబాడీలకు మంత్రి పదవి ఇచ్చే విషయంలో తొందరగా నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు.




# సిపిఆర్ విధానంపై విద్యార్థులకు అవగాహన వైద్యాధికారి వి.నరేష్

**గరిడేపల్లి,అక్టోబర్ 14(ప్రజా జ్యోతి):**

ఆకస్మిక గుండెపోటుకు గురైన వ్యక్తులకు సకాలంలో సీపీఆర్ చేసి ప్రాణాలను రక్షించవచ్చుని,దీని పై ప్రతి విద్యార్థికి అవగాహన అవసరమని గరిడేపల్లి పిహెచ్ సి వైద్యాధికారి వి.నరేష్ అన్నారు. మంగళ వారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం కేంద్రంలోని జడ్పిహెచ్ఎస్,కేజీబీవీ పాఠశాలలో సిపిఆర్ విధానంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ ప్రతి వంద మరణాల్లో పది మరణాలు గుండెపోటుతో మరణిస్తున్నారన్నా రు.గుండెపోటు వచ్చిన సమయంలో సిపిఆర్ చేసినట్లయి తే గుండె,ఊపిరితిత్తుల పునర్జీవనం జరిగినవారు బ్రతకడానికి అవకాశం ఉందన్నారు. ప్రతి ఒక్కరూ తమ జీవనశైలిలో మార్పులు చేసుకోవాలన్నారు. నడక,వ్యాయామం,యోగ, మెడిటేషన్,శారీరక శ్రమ చేయాలన్నారు.ఒత్తిడికి గురి కాకుండా ఉండాలని,ఆహారంలో జంక్ ఫుడ్ తీసుకోవద్దన్నారు. సిపిఆర్ పైన ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఎన్.అంజయ్య గౌడ్,ఎంఎల్ హెచ్ పి అశోక్,ఉపాధ్యాయులు సాయిలు,ఏఎన్ఎం అంజలి ఆశా కార్యకర్తలు ఉమా,ఉపేంద్ర,సైదమ్మ విద్యార్థులు పాల్గొన్నారు.



# పాఠశాలల్లో విద్యార్థుల సంక్షేమానికి అవసరమైన అన్ని చర్యలు ..జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

## హైద్రాబాద్ నుండి బెస్ట్ అవైలబుల్ పాఠశాలల్లో విద్యార్థుల సంక్షేమంపై జిల్లా కలెక్టర్లు, సంక్షేమ శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్



**నల్గొండ అక్టోబర్ 14 (ప్రజా జ్యోతి ప్రతినిధి):**

బెస్ట్ అవైలబుల్ పాఠశాలల్లో విద్యార్థుల సంక్షేమానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి రాష్ట్ర




ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కు తెలిపారు. బెస్ట్ అవైలబుల్ పాఠశాలల సమస్యల పరిష్కారంపై ఇటీవల జిల్లా లోని పాఠశాలల యాజమాన్యాలతో మాట్లాడి వారి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరిగిందని కలెక్టర్ వివరించారు. మంగళవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క హైదరాబాద్ నుండి రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, సంక్షేమ శాఖల మంత్రి ఆడ్లూరు లక్ష్మణ్ కుమార్ తో కలిసి హైద్రాబాద్ నుండి బెస్ట్ అవైలబుల్ పాఠశాలల్లో విద్యార్థుల సంక్షేమంపై జిల్లా కలెక్టర్లు, సంక్షేమ శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అంతకుముందు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం విద్యారంగంపై ప్రత్యేక దృష్టి సారించి ప్రతిష్టాత్మంగా తీసుకుందని అన్నారు. బెస్ట్ అవైలబుల్ స్కీం కింద నిధులకు సంబంధించిన ఒప్పందం పాఠశాల యాజమాన్యాలు, జిల్లా యంత్రాంగం మధ్యన జరిగింది,ఏవైనా సమస్యలు ఉత్పన్నమైతే పాఠశాల యాజమాన్యాలు జిల్లా యంత్రాంగాన్ని సంప్రదించాలి తప్ప విద్యార్థులను బయటికి పంపడానికి వీలులేదని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్లు, డీఈవోలు, సంక్షేమ శాఖల అధికారులు ఈ అంశాన్ని సీరియస్ గా తీసుకొని బెస్ట్ అవైలబుల్ స్కీం కింద ఎంపికైన ప్రతి విద్యార్థి పాఠశాలలో ఉండేలా వెంటనే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. విద్యా హక్కు చట్టం, బెస్ట్ అవైలబుల్ స్కీం ఏం చెబుతుంది, పాఠశాల యాజమాన్యాలు, ప్రభుత్వ యంత్రాంగం మధ్య జరిగిన ఒప్పందం లో ఏ ఏ అంశాలు ఉన్నాయో పాఠశాలల యాజమాన్యాలను పిలిచి వివరించాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. బెస్ట్ అవైలబుల్ స్కీం కింద పాఠశాలల వారీగా ఉన్న బకాయిల వివరాలను వెంటనే పంపాలని కలెక్టర్లకు సూచించారు. బకాయిల్లో కొంత మొత్తాన్ని వెంటనే విడుదల చేస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు. విద్యా, వైద్య రంగాలపై జిల్లా కలెక్టర్లు సీరియస్ గా దృష్టి సారించాలని పెండింగ్ బిల్స్ ఏమైనా ఉంటే ఆర్థిక శాఖ దృష్టికి తీసుకురావాలని డిప్యూటీ సీఎం కలెక్టర్లకు సూచించారు. స్థానిక సంస్థల ఇంఛార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి చత్రునాయక్, మైనార్టీ సంక్షేమ అధికారి విజయేందర్ రెడ్డి, ఎస్సీ సంక్షేమ అధికారి, తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

# గ్రామీణ తపాల ఉద్యోగుల ధర్నాను విజయవంతం చేయాలి

**పెన్ పహాడ్ అక్టోబర్ 14 (ప్రజా జ్యోతి):**



ఆల్ ఇండియా గ్రామీణ డాక్ సేవక్ యూనియన్ జనరల్ సెక్రెటరీ ఎస్ఎస్ మహదేవయ్యను విధుల నుండి తొలగించడం పట్ల కేంద్ర సంఘం నాయకుల పిలుపుమేరకు మూడంచెల నిరసనల్లో భాగంగా నేడు సూర్యాపేట పోస్టల్ డివిజన్ కార్యాలయం వద్ద చేపట్టిన ధర్నా కార్యక్రమాన్ని గ్రామీణ తపాల ఉద్యోగులు విజయవంతం చేయాలని ఏ ఐ జి డి ఎస్ యు డివిజన్ అధ్యక్ష,కార్యదర్శులు సి ఎచ్ పుల్లారావు,జి నాగరాజు కోరారు సోమవారం మండల కేంద్రంలో వారు విలేకరులతో మాట్లాడారు గ్రామీణ తపాల ఉద్యోగుల సమస్యల పట్ల నిరంతరం అందుబాటులో ఉండి ఉద్యమించే కేంద్ర సంఘం జనరల్ సెక్రెటరీ ఎస్ఎస్ మహాదేవయ్య కమలేష్ చంద్ర కమిటీ సానుకూల సిఫారసులను గ్రామీణ తపాల ఉద్యోగులకు అమలు చేయాలని 2023 డిసెంబర్ 12 నుండి 15 వరకు చేపట్టిన నిరవధిక సమ్మెలో భాగంగా ఆనాడు సమ్మెను విరమింప చేయడానికి రెండు వేల మంది గ్రామీణ తపాల ఉద్యోగులను టెర్మినేట్ చేసిన ఉన్నతాధికారులు వారిని విధుల్లో చేర్చుకోవాలని పోరాటం చేసి అందర్నీ విధుల్లో చేరేటందుకు కృషి చేసిన యూనియన్ నాయకుడైన మహాదేవయ్య ను విధులు నుండి తొలగించడం కక్ష సాధింపు చర్యని అన్నారు ఈ విషయంపై ఈనెల 22న సర్కిల్ కార్యాలయం ధర్నా కార్యక్రమం ఉంటుందని గ్రామీణ తపాలా ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.



# ఘనంగా పూస బాలకిషన్ పుట్టినరోజు వేడుకలు



**రామన్నపేట, అక్టోబర్ 14 ప్రజా జ్యోతి**

జిల్లా కాంగ్రెస్ నాయకులు ఇంద్రపాలనగరం గ్రామ మాజీ సర్పంచ్ పూస బాలకృషన్ జన్మదిన వేడుకలను మంగళవారం మండల కేంద్రంలో ఆ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. స్థానిక సుభాష్ సెంటర్లో కేకులు కట్ చేసి కార్యకర్తలకు పార్టీ అభిమానులకు పంపిణీ చేశారు. అనంతరం పట్టణ కేంద్రంలోని గరిక గార్డెన్స్ లో కార్యకర్తలకు అభిమానులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం ముఖ్యఅతిథిగా హాజరై పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు గంగుల రాజిరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, బత్తుల కృష్ణ గౌడ్ లతోపాటు గ్రామానికి చెందిన అభిమానులు మండలానికి నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా బిజెపి నాయకులు వెంకటేశ్వరాచారి చారి జన్మదిన వేడుకలు



**రామన్నపేట అక్టోబర్ 14 ప్రజా జ్యోతి**

రామన్నపేట పట్టణ కేంద్రంలో ఘనంగా జన్మదిన వేడుకలు బిజెపి జిల్లా నాయకులు విశ్వకర్మ జిల్లా ఉపాధ్యక్షులు కన్నగంటి వెంకటేశ్వరాచారి పుట్టినరోజు వేడుకలు స్వగృభంలో నిర్వహించినారు ఈ కార్యక్రమంలో కొమ్ము యాదయ్య, కట్కూరు బిక్షపతి, సిందం లింగయ్య, ఏలూరు రవి, డోగిపర్తి భాస్కర్, కోనూరు సుధాకర్, కోడారి వెంకన్న , కొమ్ము రాజు, నకరికంటి సుదర్శన్, చింతల కృష్ణ, సురివి హరిబాబు గౌడ్ ,గుంటోజు కృష్ణమాచారి, గొండల అంజయ్య, ఎండి నజీర్, బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలు నిర్వహించారు.

# కబడ్డీ క్రీడల్లో రాష్ట్ర స్థాయికి ఎంపికైన జక్కి శేఖర్

**తుంగతుర్తి, అక్టోబర్ 14,(ప్రజా జ్యోతి):**

మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న జక్కి శ్రీకర్ అండర్-14 విభాగంలో రాష్ట్రస్థాయి కబడ్డీ క్రీడలకు ఎంపికయ్యారు. మండల, జిల్లా స్థాయిలో రాణించి ఈనెల 16 నుంచి 19 వరకు రంగారెడ్డి జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనాడు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం ప్రవీణ్ కుమార్, ఫిజికల్ డైరెక్టర్ కొండగడుపుల యాకయ్య, ఉపాధ్యాయులు శ్రీకర్ ను అభినందించారు.



# కుమ్మరులు ఐక్యత భావంతో ముందుకు సాగాలి....

### ప్రతి ఒక్కరూ రాజకీయంగా ఆర్థికంగా ఎదగాలి

### నల్గొండ జిల్లా 33 మండలాలు 6 నియోజకవర్గాల సర్వసభ్య సమావేశం

### ఆది కాలము నుండి మానవ నాగరికతకు కుమ్మరి కులం ఆదర్శం

### మానవ నాగరికతలో మట్టి పాత్రలు అంతరించిపోకుండా ప్రతి జిల్లాలో ప్రభుత్వం రెండు ఎకరాల స్థలం ఇచ్చి ట్రైనింగ్ సెంటర్లు ఏర్పాటు చేయాలి

### తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం( టి ఆర్ కె ఎస్) రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కుమ్మరి సంఘం ఉమ్మడి నల్గొండ జిల్లా ఎన్నికల ఇంచార్జ్ ఏడుకొండల వెంకటేశం

### నల్గొండ జిల్లా కుమ్మరి సంఘం నూతన ఎన్నిక

### తెలంగాణ కుమ్మరి సంఘం (టి ఆర్ కె ఎస్) జిల్లా నూతన కన్వీనర్ గా రధారపు బిక్షపతి ఎన్నిక



**నల్గొండ అక్టోబర్ 14 (ప్రజా జ్యోతి ప్రతినిధి):** తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం (టి ఆర్ కె ఎస్) ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా 6 నియోజకవర్గాలు 33 మండలాల కుమ్మర కులస్తులతో సర్వసభ్య సమావేశం మంగళవారం నల్గొండ జిల్లా కనగల్ మండలం ధర్వేశిపురం శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం సమీపంలో సదాశివ ఫంక్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉమ్మడి నల్గొండ జిల్లా కుమ్మరి సంఘం ఎన్నికల ఇన్చార్జి ఏడుకొండల వెంకటేశం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాధారపు బిక్షపతి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ రాష్ట్ర కుమ్మరి సంఘం టిఆర్ కె ఎస్ నడికుడి జయంతి రావు అధ్యక్షుడిగా రాష్ట్ర కుమ్మర్లకు అన్ని రకాలుగా సేవలందిస్తున్నారు. రాష్ట్రంలో కుమ్మరులందరూ ఐక్యత భావంతో ముందుకు సాగి కలిసిమెలిసి ఉండాలని అన్నారు. కుమ్మరి కులస్తులు రాజకీయంగా ఆర్థికంగా ప్రథమ స్థానంలో ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా నల్గొండ జిల్లాలో 33 మండలాలు 6 నియోజకవర్గాల కులస్తుల ఆధ్వర్యంలో ప్రస్థానం నడుస్తున్న జిల్లా కమిటీని రద్దు చేయడం జరిగింది అని తెలిపారు.



జిల్లా కో – కన్వీనర్ గా గంగాధర వెంకటేశ్వర్లు ధర్వేశిపురం సదాశివ ఫంక్షన్ హాల్లో మంగళవారం నల్గొండ జిల్లా 33 మండలాలు,6 నియోజకవర్గాల సర్వసభ్య సమావేశం ఏర్పాటు



చేసుకొని నల్గొండ జిల్లా పాత జిల్లా కమిటీని అందరి సభ్యులతో కులస్తులందరి సమక్షంలో రద్దు పర్చుకోవడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర కుమ్మరసంఘం (టి ఆర్ కె ఎస్) నల్లగొండ జిల్లా నూతన కమిటీని తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏడుకొండల వెంకటేశం అధ్యక్షతన కులసంఘం నాయకులు అమంచి విజయకుమార్, ఆరూరి బాలనర్సయ్య, గంగాధరి రమణయ్య, ఆరూరి జానయ్య ల సమక్షంలో నల్లగొండ జిల్లా కన్వీనర్ గా రాధారపు బిక్షపతి, కో– కన్వీనర్ గా గంగాధరి వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ సభ్యులుగా నిదానంపల్లి వెంకటస్వామి, చిట్టిమల్ల దశరథ, కంచర్ల రాము, కంబంపాటి సతీష్, మహిళా విభాగం జిల్లా కన్వీనర్ గా ఎగిరిశెట్టి అనిత మాజీ ఎంపిటిసి, నల్గొండ నియోజకవర్గ ఇన్చార్జిగా నిమ్మనగోటి శ్యాం ప్రసాద్, నకిరేకల్ నియోజకవర్గం ఇన్చార్జిగా నిమ్మనగోటి వెంకన్న, మునుగోడు ఇన్చార్జిగా సిలివేరు సత్తయ్య, లను కులస్తులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, దేవరకొండ నియోజకవర్గం, సాగర్ నియోజకవర్గం, మిర్యాలగూడ నియోజకవర్గం నుండి వచ్చిన కులస్తులు ఆ నియోజకవర్గాల పరిధిలో గ్రామ మండల కమిటీ సభ్యులను, కులస్తులను పిలిచి నియోజకవర్గ ఇన్చార్జిని ఎన్నుకుంటామని తెలియపరిచినారు. ఈరోజు నుండి జిల్లా సంఘ కార్యక్రమాలు జిల్లా కాన్వీనర్ అధ్వర్యంలో జరుపుకోవాలని అందరూ ఏమోదించినారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏడుకొండల వెంకటేశం మాట్లాడుతూ ఆది కాలము నుండి మానవ నాగరికతకు కుమ్మరి కులం ఆదర్శం అని, అన్ని కులాలకు మట్టి పాత్రల ద్వారా సేవలు అందిస్తున్న కుమ్మరి కులం, గ్రామ దేవతల వద్ద బోనాల పండుగకు ముందుగా అమ్మవారికి నైవేద్యం ప్రసాదాలు అందించేవారు కుమ్మరి కాబట్టి గ్రామదేవతల వద్ద ఎండోమెంట్ దేవాలయాలు జరిగే ఎన్నికలకు ఒక నామినేటెడ్ పోస్టు లేదా ధర్మకర్తగా ఇవ్వాలని, గ్రామదేవతల వద్ద పూజారులుగా ఉన్న వారికి హానరేబుల్ పారితోషిక జీతాలు ఇవ్వాలని, మానవ నాగరికతలో మట్టి పాత్రలు అంతరించిపోకుండా ప్రతి జిల్లాలో ప్రభుత్వం రెండు ఎకరాల స్థలం ఇచ్చి ట్రైనింగ్ సెంటర్లు ఏర్పాటు చేసి కుమ్మర యువతకు ట్రైనింగ్ ఇప్పించి వృత్తికి సంబంధించిన పరికరాలను అందించి వారికి జీవనోపాధి అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు.







# ఘనంగా పూస బాలకిషన్ పుట్టినరోజు వేడుకలు

## ఎమ్మెల్యే వేముల వీరేశం





**రామన్నపేట, అక్టోబర్ 14 ప్రజా జ్యోతి**

రామన్నపేట మండల కేంద్రంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు ఇంద్రపాలనగరం గ్రామ మాజీ సర్పంచ్ పూస బాలకృషన్ జన్మదిన వేడుకలను మంగళవారం మండల కేంద్రంలో ఆ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. స్థానిక సుభాష్ సెంటర్లో కేకులు కట్ చేసి కార్యకర్తలకు పార్టీ అభిమానులకు పంపిణీ చేశారు. అనంతరం పట్టణ కేంద్రంలోని గరిక గార్డెన్స్ లో కార్యకర్తలకు అభిమానులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం ముఖ్యఅతిథిగా హాజరై పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు గంగుల రాజిరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, బత్తుల కృష్ణ గౌడ్  గుత్త నర్సిరెడ్డి, జిల్లా వెంకటేష్, గోదాసు పృథ్వీరాజ్, రామిని రమేష్, నాసర్, అక్రమ్, కోట సుధాకర్, కేశవ దాస్ వెంకటేశం, పల్లపు రవి, కేశవ దశ ఉదయ్, లవణం సాయి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# సిఎంఆర్ లక్ష్యాలను త్వరగా పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

జిల్లాలోని రైస్ మిల్లులకు కేటాయించిన సిఎంఆర్ లక్ష్యాలను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి చంద్రయ్య, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళ లతో కలిసి రైస్ మిల్లర్ల సంఘం ప్రతినిధులు, రైస్ మిల్లర్లతో లక్ష్యసాధనపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని రైస్ మిల్లులకు కేటాయించిన సిఎంఆర్ లక్ష్యాలను త్వరగా పూర్తిచేసే విధంగా ఆయా రైస్ మిల్లర్ల నిర్వాహకులు కృషి చేయాలని, సంబంధిత శాఖల అధికారులు రైస్ మిల్లర్లను సమన్వయం చేసుకుంటూ లక్ష్యాలను పూర్తి చేసే విధంగా పర్యవేక్షించాలని తెలిపారు. ప్రభుత్వం ఖరీఫ్ 2025-26 సంవత్సరానికి సంబంధించిన వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టేందుకు సన్నాహాలు చేస్తుందని, ఈ నేపథ్యంలో రైస్ మిల్లులలో సిఎంఆర్ లక్ష్యాలను పూర్తి చేయాలని తెలిపారు.

# ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అసాంఘిక కార్యకలాపాలకు ప్రోత్సాహమేల.?

**- పలు రెస్టారెంట్లు వ్యభిచారానికి సైతం తోడ్పాటు**

**- రోజుకు రూ.వేలల్లో పలు రెస్టారెంట్ల అక్రమ ఆదాయం**

**- పేడ దోవ పెట్టిస్తున్న పలు రెస్టారెంట్లు**

**- ఉదాసీనంగా పోలీసు సిబ్బంది**

- ఖమ్మం: ఉమ్మడి ఖమ్మం జిల్లాలో  నేటి సమాజంలో అక్రమ ధనార్జన కోసం రెస్టారెంట్లు సైతం పెడదోవలో వెల్తూ  రోజుకు రూ.వేలల్లో సంపాధిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. బోజనప్రియులకు మంచి ఆహారం అందిస్తామని ఏర్పాటు చేసిన పలు రెస్టారెంట్లు ధనార్జన కోసం తప్పుడు మార్గాల్లో ముందుకు సాగుతున్నాయి. ఆహారం కోసం వచ్చిన వారి కోసం అన్ని వసతులు కల్పించాలని స్వార్థపు ఆలోచనలు చేస్తూ.. అక్రమ సంపాదన కోసం అక్రమ సంబంధాలకు సైతం తోడ్పాటు కల్పిస్తున్నాయని వార్తలు వినిపిస్తున్నాయి. అన్ని రకాల ప్రజల ఆహారం కోసం అనుమతులు ఇస్తే..ఇదే అదనుగా పలు రెస్టారెంట్లు వ్యభిచారం కోసం వచ్చే వారికోసం గంటకు ఇంత అన్నట్లు కింద రెస్టారెంట్లు పెట్టి పైన గదులను అసాంఘిక కార్యకలాపాలకు అవకాశాలు కల్పిస్తున్నారనే ఆరోపణలు తరచూ వినిపిస్తున్నాయి. ఇది ఇలానే కొనసాగితే యువత సైతం తప్పు దోవ పట్టే అవకాశాలు లేకపోలేదు. ఈ విషయం తెలిసినప్పటికీ ఉన్నతాధికారులు చూసీ చూడనట్టు వ్యవహరించడం పై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా సంబంధించిన అధికారులు ఇటువంటి వారిపై ప్రత్యేక శ్రద్ధ వహించి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# బాణాసంచా విక్రయదారులు ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలి : మున్సిపల్ కమిషనర్

**చిట్యాల**

చిట్యాల మున్సిపల్ కేంద్రంలో ఏర్పాటు చేసిన క్రాకర్స్ దుకాణదారులు విధిగా ట్రేడ్ లైసెన్స్ పొందడంతో పాటు ప్రభుత్వ అనుమతులు అన్ని పాటించాలని మున్సిపల్ కమిషనర్ దండు శ్రీను  మంగళవారం ప్రకటనలో తెలిపారు. దీపావళి సందర్భంగా క్రాకర్స్ విక్రయించే వ్యాపారులు విధిగా ట్రేడ్ లైసెన్స్ పొందడంతో పాటు ఫైర్ శాఖ అనుమతులు తీసుకోవాల్లని అలాగే గృహ సముదాయాలకు దూరంగా దుకాణాలను ఏర్పాటు చేసుకొని విక్రయించాలని తెలిపారు. ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా క్రాకర్స్ షాపులను నిర్వహిస్తే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు..

# ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు టై , బెల్ట్ , ఐడి కార్డ్ , షూ పంపిణీ...

నాగార్జున సాగర్ హిల్ కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల లో మంగళవారం నాడు విద్యార్థిని విద్యార్థులకు  టై,బెల్ట్, ఐడి కార్డు, షూ పంపిణీ కార్యక్రమంలో భాగంగా ముఖ్యఅతిథిగా విచ్చేసి విద్యార్థులకు మండల విద్యాధికారి  తరి రాము  బహుకరించడం జరిగింది .ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ శేష ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరమణ , ఉపాధ్యాయులు ప్రసాద్ ,సతీష్, నరసింహారావు , వెంకన్న  రేణుక, సంధ్య మరియు అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్  పాల్గొనడం జరిగింది.

# జ్వరంతో ఇంటర్ విద్యార్థిని మృతి

**మందమర్రి /**

మందమర్రి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న వెంకటాపూర్ కు చెందిన చిట్టవేణ అశ్విత (17) అనే విద్యార్థిని మూడు రోజులుగా జ్వరంతో బాధపడుతూ మంచిర్యాలలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతి చెందింది. దసరా సెలవులకు అమ్మమ్మ ఊరైన బెల్లంపల్లి మండలం లోని ఆకెనపల్లికి వెళ్ళిన ఆమె, అనారోగ్యం పాలవడంతో కుటుంబ సభ్యులు ఆస్పత్రిలో చేర్పించారు. పరిస్థితి విషమించడంతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు మంగళవారం తెలిపారు.

# మీ స్వరం - మీ దార్శనికత - మా భవిష్యత్తు

## రాష్ట్ర సమాచార పౌర సంబంధాల కమిషనర్ ప్రియాంక

తెలంగాణ రైసింగ్ విజన్ 2047లో భాగంగా మీ స్వరం - మీ దార్శనికత - మా భవిష్యత్తు నినాదంతో రాష్ట్ర పౌరులు రాష్ట్ర పురోగతిని ఊహించుకునే అంశాన్ని ప్రభుత్వంతో పంచుకోవాలని రాష్ట్ర సమాచార పౌర సంబంధాల కమిషనర్ ప్రియాంక ప్రకటనలో తెలిపారు. 2047 నాటికి భారతదేశం 100 సంవత్సరాల స్వాతంత్రం జరుపుకునే నాటికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్ర అభివృద్ధి, రూపొందించే దీర్ఘకాలిక రోడ్డు మ్యాప్ - తెలంగాణ రైసింగ్ విజన్ - 2047 అంశాలతో డాక్యుమెంటరీ తయారీలో భాగస్వామ్యం పొందేలా సిటిజన్ సర్వే చేపట్టడం జరిగిందని తెలిపారు. అక్టోబర్ 10వ తేదీన ప్రారంభమైన ఈ సర్వేలో రాష్ట్ర ప్రజలు, ఎన్ఆర్ఐ లు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారని, రాష్ట్రంలోని ప్రతి ఉద్యోగి ఈ సర్వేలో పాల్గొని తమ విలువైన సలహాలు, సూచనలు అందించాలని తెలిపారు. అక్టోబర్ 25వ తేదీ వరకు జరిగే విజన్ 2047 సర్వేలో ఉద్యోగులందరూ పాల్గొనడంతో పాటు ఈ సర్వే లింక్  క్యూఆర్ కోడ్ లను తమ కార్యాలయాలలో ప్రదర్శించడంతో పాటు విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. రానున్న రోజులలో రాష్ట్రాన్ని అభివృద్ధి, సంక్షేమ రంగాలలో అగ్రగామిగా నిలబెట్టేందుకు ప్రభుత్వం రూపొందిస్తున్న తెలంగాణ రైసింగ్ విజన్ - 2047 డాక్యుమెంటరీని రూపొందించడంలో ప్రతి రాష్ట్ర పౌరుడు భాగస్వామ్యమై సిటిజన్ సర్వేలో పాల్గొని తమ ఆలోచనలను పంచుకోవాలని తెలిపారు.

*తెలంగాణ రైజింగ్ విజన్ 2047 సిటిజన్ సర్వేలోపాలుపంచుకోండి :
https://www.telangana.gov.in/telanganarising/
TELANGANA RISING 2047
Take Citizen Survey Now